JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 14-07-2026
Medchal - Malkajgiri । ఊహోday 14-07-2026
Follow: jayabherinews
సంపుటి : 03 । సంచిక : 43
పేజీలు : 8 । వెల : 5
Vol. 03 । Issue 43 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me

jayabheripaper@gmail.com

# నరహంతకుడి అంతం

- కుక్క చావు చచ్చిన నిందితుడు రాజ్ కుమార్..!




**జయభేరి, రంగారెడ్డి జిల్లా :**

రంగారెడ్డి జిల్లా షాబాద్‌ను ఉలిక్కిపడేలా చేసిన సామూహిక హత్యల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆరుగురిని అత్యంత కిరాతకంగా హత్య చేసి పరారైన ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ మృతిచెందాడు. కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ సమీపంలో అతని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మూడు రోజులుగా తెలంగాణ, కర్ణాటక సరిహద్దుల్లో విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగుతున్న సమయంలో నిందితుడు మృతదేహంగా కనిపించడం సంచలనంగా మారింది. స్థానికులు పెంజర్ల సమీపంలోని ఓ వెంచర్ వద్ద వ్యక్తి మృతదేహం కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా అది పరారీలో ఉన్న రాజ్‌కుమార్ మృతదేహమేనని నిర్ధారించారు. మృతదేహం పక్కనే విషం బాటిల్ లభ్యమవడంతో అతడు విషం తాగి ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.

# ఇండోనేసియా అధ్యక్షుడితో ప్రధాని మోదీ

- ప్రాచీన సంస్కృతి నుండి వ్యూహాత్మక భాగస్వామ్యం వైపు అడుగులు
- ప్రధాని మోదీ పర్యటనలో చారిత్రక ఒప్పందాలు!





**జయభేరి, న్యూఢిల్లీ :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ ప్రాచీన సాంస్కృతిక సంబంధం ఇప్పుడు ఒక బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యంగా రూపాంతరం చెందుతోంది. ప్రధాని మోదీ ఇండోనేషియా అధికారిక పర్యటన ఇరు దేశాల దౌత్య సంబంధాలలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ పర్యటనలో ఇండోనేషియా ప్రభుత్వం ప్రధాని మోదీకి తమ దేశపు అత్యున్నత పౌర పురస్కారం 'బింతాంగ్ ఆదిపూర్ణ'ను బహూకరించి గౌరవించింది. ఇది కేవలం ఒక నాయకుడికి దక్కిన గౌరవం మాత్రమే కాదు, భారతదేశ ప్రాచీన నాగరికతకు, ఇరు దేశాల మధ్య ఉన్న లోతైన సాంస్కృతిక బంధానికి దక్కిన గుర్తింపు. భారతదేశం తన సంస్కృతిని కేవలం చరిత్రగా మాత్రమే చూడకుండా, దానిని భవిష్యత్తు భాగస్వామ్యాల నిర్మాణానికి బలమైన పునాదిగా వాడుకుంటోందని ఈ పర్యటన నిరూపించింది. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో తన "ఇండియన్ డీఎన్ఏ" గురించి ప్రస్తావించడం,

## యాదగిరిగుట్టలో రామలింగేశ్వరుడికి అభిషేకాలు

7 లో



రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తున్నామని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ఎంపీలకు అవసరమైన సమాచారం అందించడానికి ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కో-ఆర్డినేషన్ కు ఐఏఎస్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌ను నియమించిన విషయాన్ని ప్రస్తావించారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్ I స్వాధీనం, మెట్రో ఫేజ్ II విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో చర్చల సరళిని ఎంపీలకు వివరించారు. ఇందుకు సంబంధించి SBICAPS ని కన్సల్టెంట్‌గా నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, ఆ ప్రక్రియ త్వరగా ముందుకు సాగేలా చూడాలని కోరారు. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్ కి, కొండా విశ్వేశ్వర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్ర సహకారం కావాలి

తెలంగాణ విశాల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. నీటి పారుదల ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతుల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశ జనాభాలో 10 శాతం జనాభా ఆరు మహా నగరాల్లో హైదరాబాద్ ఉందని, ఈ నగరాలు 25 శాతం జీడీపీ కలిగి ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు కోసం కేంద్ర ఆర్థిక శాఖ అనుమతి అవసరమని, ఎంపీలు ఈ విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ని కలిసి ఐఐఎం మంజూరుకు విజ్ఞప్తి చేయాలని సూచించారు.

**జయభేరి, హైదరాబాద్ :**

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో 95 శాతం భూ సేకరణ పూర్తయిందని, ఆ పనుల ప్రారంభానికి, దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ భూ సేకరణకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలపాల్సి ఉందని చెప్పారు. ఈ విషయంలోకూడా ఎంపీలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. మూసీ పునరుజ్జీవనం పనుల్లో మొదటి దశ టెండర్ల దశకు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పనులను అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద తీసుకునే విషయంలో కేంద్ర అప్రూవల్ లెటర్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఎంపీలు ఈ విషయంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ని కలిసి విజ్ఞప్తి చేయాలని సూచించారు. అంతరాష్ట్ర నదీ జలాల విషయమై ఇటీవల కర్ణాటకలో జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో ఏపీ, కర్ణాటక ముఖ్యమంత్రులతో చర్చించిన అంశాలను ఎంపీలకు వివరించారు. తుంగభద్ర నుంచి తెలంగాణకు 15.09 టీఎంసీల నీరు రావలసి ఉన్నా పూడికతో 5 టీఎంసీలకు మించి రావడం లేదన్నారు. డ్యామ్‌తో పాటు కాలువల్లో పూడిక తొలగింపునకు ఏపీ, కర్ణాటక సహకరించేలా ఒప్పించాలని కేంద్ర మంత్రిని కోరామని, ఈ విషయంపై ఎంపీలు కేంద్ర మంత్రిని కలిసి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. నదుల అనుసంధానంలో గోదావరి నుంచి నాగార్జున సాగర్‌కు నీళ్లు తీసుకునే విషయంలో ఛత్తీస్‌గఢ్‌ను ఒప్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గోదావరిలో ఛత్తీస్‌గఢ్‌కు 300 టీఎంసీల వాటా ఉందని, వాటిని ఛత్తీస్‌గఢ్ వాడుకోవడం లేదన్నారు. భవిష్యత్‌లో 160 టీఎంసీలు వాడుకున్నా 143 టీఎంసీలు మిగులు ఉంటాయన్నారు. అందులో తెలంగాణకు 43 టీఎంసీలు లభించే అవకాశం ఉందన్నారు. గోదావరి నుంచి ఏపీ ప్రాంతం మీదుగా తమిళనాడు, కర్ణాటక, కేరళకు నీరు తీసుకెళ్లే గోదావరికావేరి అనుసంధానం ఉందన్నారు. ఇక్కడ నీళ్లు ఛత్తీస్‌గఢ్ వి అయితే నిధులు కేంద్రానివని, ఆ రెండింటిని తెలంగాణకు అనుకూలంగా సాధించాలని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులకు ఏపీ నిరభ్యంతర పత్రాలు (NOC) ఇవ్వాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ విషయంపైనా జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రితో చర్చించామన్నారు. వారు సూత్రప్రాయంగా అంగీకరించారని, ఎన్‌వోసీలు వస్తే వాటికి ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని చెప్పారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సంబంధించి 150, 151 అడుగుల్లో నిర్మించేందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తో భేటీ అవుదామని ఎంపీలకు సూచించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి బెంగళూరు, చెన్నై, ముంబయిలకు వెళ్లే బుల్లెట్ రైళ్లకు సంబంధించి ఎలైన్‌మెంట్లు కొలిక్కివచ్చాయని సమావేశంలో వివరించారు. ఆదిలాబాద్ ఢిఫెన్స్ ఎయిర్‌పోర్ట్, వరంగల్ ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేశామని తెలిపారు. ఈ ఎయిర్‌పోర్టుల్లో ఎంఆర్‌వో, ఎయిర్ కార్గోలు ఏర్పాటు చేయాలని కోరుతున్నామని, ఈవిషయంపైనా ఎంపీలు దృష్టిసారించాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ఎంపీలకు అవసరమైన సమాచారం అందించడానికి ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కోఆర్డినేషన్ కు ఐఏఎస్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌ను నియమించిన విషయాన్ని ప్రస్తావించారు. పెండింగ్ అంశాలకు సంబంధించి ఏ సమాచారం కావాలన్నాఆయన దగ్గర నుంచి తీసుకోవచ్చని సూచించారు. అన్ని పార్టీల ఎంపీలను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ఎంపీల కన్వీనర్ డాక్టర్ మల్లు రవికి సీఎం సూచించారు. సమావేశంలో ఎంపీలు పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాం రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ తదితరులు హాజరయ్యారు.

# గోదావరి పుష్కరాలకల్లా పోలవరం పూర్తి



- ధవళేశ్వరం బ్యారేజీ ఆధునీకరణ పనులకు శ్రీకారం: సీఎం చంద్రబాబు

**జయభేరి, విజయవాడ, జూలై 13 :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు జిల్లాల పర్యటనలో భాగంగా కోనసీమ, తూర్పుగోదావరి ప్రాంతాల్లో పర్యటించి పోలవరం ప్రాజెక్టు, ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని ఆయన ప్రకటించారు. ధవళేశ్వరం బ్యారేజీ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసి, సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వ ప్రాధాన్యతను వివరించారు. ముందుగా సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు. అనంతరం స్పిల్‌వే వద్ద గోదావరి వరద నీటి ప్రవాహాన్ని, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్‌లోని గ్యాప్ 1, గ్యాప్ 2 పనులతో పాటు విద్యుత్

...మిగతాది 2 లో




# కరువు ప్రళయం రాబోతోంది

- మేఘాలు ఎక్కడికి వెళ్లాయి?
- 120 ఏళ్ల తర్వాత.. మళ్లీ ఇప్పుడే...

**జయభేరి, హైదరాబాద్ :**

భారత ప్రభుత్వ వాతావరణ శాఖ హైదరాబాద్ కేంద్రం విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2026 జూలై 13 రాత్రి నుంచి జూలై 20 వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. జూలై మధ్యలోనే తెలుగు రాష్ట్రాల వాతావరణం ఒక్కసారిగా మారబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు బలమైన ఈదురుగాలులు, మరోవైపు ఎండలు, ఉక్కపోత, కొన్ని ప్రాంతాల్లో వర్షాలు ప్రజలను అప్రమత్తం చేయనున్నాయి. రాబోయే వారం రోజుల్లో ఏ ప్రాంతంలో ఎలాంటి వాతావరణ పరిస్థితులు ఉండనున్నాయనే దానిపై భారత వాతావరణ శాఖ హైదరాబాద్, అమరావతి కేంద్రాలు తాజా అంచనాలను విడుదల చేశాయి. ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## కరువు ప్రళయం రాబోతోంది

భారత ప్రభుత్వ వాతావరణ శాఖ హైదరాబాద్ కేంద్రం విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2026 జూలై 13 రాత్రి నుంచి జూలై 20 వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నప్పటికీ, తొలి రెండు రోజులు ప్రధానంగా బలమైన ఈదురుగాలుల ప్రభావం ఎక్కువగా ఉండనుంది. కానీ ఎండలు కూడా బలంగా ఉండే అవకాశం ఉంది.

జూన్ నెల సగం గడిచినా ఇంకా రాష్టంలో ఒక్క పెద్ద భారీ వర్షం లేదు. చెరువుల్లో నీళ్లు లేవు. ఏ వాగులు ఉప్పొంగడం లేదు. రైతులు ఆందోళనలో ఉన్నారు. జూలై 13 రాత్రి నుంచి జూలై 15 ఉదయం వరకు ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముంది. అనంతరం జూలై 15 నుంచి జూలై 20 వరకు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో సాధారణ ఈదురుగాలులు కొనసాగుతాయని పేర్కొంది.

ఇదే సమయంలో భారత వాతావరణ శాఖ అమరావతి కేంద్రం విడుదల చేసిన అంచనాల ప్రకారం, 2026 జూలై 13 నుంచి జూలై 20 వరకు ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొననున్నాయి. జూలై 13 నుంచి 16 వరకు ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండనుంది. అయితే కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉండగా, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచనున్నాయి.

రాయలసీమలో ఎండలతో పాటు తీవ్ర ఉక్కపోత ప్రజలను ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని అంచనా వేసింది. జూలై 16 నుంచి 18 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయినప్పటికీ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కొనసాగనున్నాయి.

జూలై 18 నుంచి 20 వరకు ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఈ కాలంలో ప్రత్యేక వాతావరణ హెచ్చరికలు ఏవీ జారీ చేయలేదు. ఈ వాతావరణ మార్పులు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలపై ప్రభావం చూపనున్నాయి. ఎండలు, వడగాల్పులు, ఉక్కపోత నేపథ్యంలో ప్రజలు మధ్యాహ్న సమయంలో అనవసర ప్రయాణాలు తగ్గించాలని, బలమైన గాలుల సమయంలో తాత్కాలిక షెడ్లు, చెట్ల కింద వాహనాలు నిలపకూడదని అధికారులు సూచించారు. అలాగే తాజా వాతావరణ సమాచారాన్ని తెలుసుకోవడానికి IMD అందిస్తున్న మౌసమ్, దామిని, మేఘదూత్ యాప్‌లను వినియోగించాలని ప్రజలకు సూచించారు.

## గోదావరి పుష్కరాలకల్లా పోలవరం పూర్తి

ఉత్పత్తి కేంద్రం నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను కూడా వీక్షించి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ పర్యటనలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు సీఎంతో పాటు ఉన్నారు. తదుపరి రాజమహేంద్రవరం సమీపంలోని ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి చేరుకున్న ముఖ్యమంత్రి అక్కడ చేపట్టనున్న పునరుద్ధరణ, ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బ్యారేజీ గేట్ల వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సూచనల మేరకు బ్యారేజీలో మిగిలి ఉన్న 117 గేట్లను అత్యాధునిక సాంకేతికతతో మార్చే పనులను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. గతంలో 2014 నుంచి 2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో 58 కొత్త గేట్లు అమర్చిన విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పుడు మిగిలిన గేట్ల మార్పిడి పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే ఏడాది జూన్ నెల నాటికి గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తిచేయాలని చంద్రబాబు ఆదేశించారు. గోదావరి పుష్కరాల నాటికి మొత్తం పనులు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

సభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు, ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. రూ.153 కోట్ల వ్యయంతో బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులు చేపట్టామని చెప్పారు. సుమారు 175 ఏళ్ల చరిత్ర కలిగిన కాటన్ బ్యారేజీ కారణంగానే గోదావరి డెల్టా దేశానికి అన్నపూర్ణగా మారిందని కొనియాడారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడిన ఆయన, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పనుల్లో 72 శాతం పురోగతి సాధించామని తెలిపారు.

అప్పటి ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించామని, కృష్ణా నీటిని రాయలసీమ ప్రాంతానికి అందించామని గుర్తు చేశారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలకల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన చంద్రబాబు, 2014లో రూ.32 కోట్లతో బ్యారేజీలో 64 గేట్ల మరమ్మతులు చేపట్టామని, అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గేట్ల నిర్వహణను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. గేట్లు దెబ్బతిన్నా పట్టించుకోలేదని వ్యాఖ్యానించారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. అదే కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై కూడా చంద్రబాబు స్పందించారు. పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో ముంబై వెళ్లి ఆయనను పరామర్శించినట్లు తెలిపారు. పూర్తిగా కోలుకున్న తర్వాతే విధుల్లోకి రావాలని సూచించినట్లు సీఎం వెల్లడించారు.

## పోలవరం వివాదం...

■ **సుప్రీం కోర్టులో తెలంగాణకు షాక్**

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 13 :**

పోలవరం ప్రాజెక్టుపై తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌లో లోపాలున్నాయంటూ విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఏపీ ప్రభుత్వానికి తక్షణ నోటీసులు, ఇంజక్షన్ ఉత్తర్వులు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం తోసిపుచ్చింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, గోదావరి నీటి వినియోగం, పోలవరంబనకచర్ల అనుసంధానం వంటి అత్యంత కీలకమైన అంశాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

ఈ వివాదాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యలను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ, ప్రాజెక్టుల లింకేజీలపై నెలకొన్న వివాదాలు కొనసాగుతున్న సమయంలో ఈ విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే ఏపీ ప్రభుత్వానికి తక్షణమే నోటీసులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోర్టును అభ్యర్థించింది.

అయితే, తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. తెలంగాణ దాఖలు చేసిన ప్రధాన పిటిషన్‌లో కొన్ని సాంకేతిక లోపాలు ఉన్నాయని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ఈ సందర్భంగా ఎత్తిచూపింది. ఆ లోపాలను పూర్తిగా సరిదిద్దే వరకు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టడం సాధ్యం కాదని కోర్టు స్పష్టం చేసింది.

# డిఫెన్స్ రంగంలోకి భారత్



వాస్తవానికి ప్రపంచ ఆర్థిక శక్తిగా అమెరికా ఉంది. తర్వాత స్థానంలో చైనా ఉంది. రష్యా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఈ జాబితాలో ఇండియా వచ్చి చేరింది. ఆర్థికంగా బలోపేతమైన స్థానంలో ఉంది. ఇప్పుడు డిఫెన్స్ రంగంలో కూడా భారత్ సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ఏకంగా చైనా కు దిమ్మ తిరిగే విధంగా షాకిచ్చింది. కొంతకాలం గా డిఫెన్స్ రంగంలో భారత్ అనేక రకాలుగా ప్రయోగాలు చేస్తోంది. కొత్త కొత్త ఆయుధాలను రూపొందిస్తుంది. వివిధ దేశాలతో ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నది. తన ఆయుధ శక్తిని ఇటీవల కాలంలో ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ప్రదర్శించింది. పాకిస్తాన్ లో ఉగ్రవాద శిబిరాల మీద దాడులు చేసింది. ఖచ్చితమైన లక్ష్యాల మీద దాడులు చేసి భారత్ తన స్థాయిని నిరూపించుకుంది. అయితే ఇక్కడితోనే భారత్ ఆగిపోవడం లేదు. ఏకంగా ప్రపంచ ఆయుధ శక్తులుగా వెలుగొందుతున్న అమెరికా, రష్యా తర్వాత భారత్ స్థానాన్ని సంపాదించుకుంది. భారతస్థాయిని డబ్ల్యూడీఎంఎంఏ సంస్థ తన వార్షిక ర్యాంకింగ్ ల ద్వారా ప్రకటించింది. ఈ జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉండడం విశేషం. ఆధునికీకరణ.. లాజిస్టికల్ మద్దతు.. పరస్పరంగా చేసే దాడులు.. రక్షణ సామర్థ్యాలు వంటి ఆధారంగా ఈ రేటింగ్ ఇచ్చింది. ప్రత్యేకమైన మిషన్, ప్రత్యేకమైన బాంబర్ దళం, సిఏఎస్ శిక్షణ.. వంటి వాటిని డబ్ల్యూ డి ఎం ఎం ఏ పరిధిలోకి తీసుకుంది. ఇందులో అత్యధికంగా టీవీఆర్ స్కోర్ 242.9. దీనిని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా సాధించింది. ఆ తర్వాత స్థానంలో రష్యా ఉంది. రష్యా తర్వాత భారత్ కొనసాగుతోంది. టీవీఆర్ రేటింగ్స్ ప్రకారం చూసుకుంటే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 242.9 పాయింట్లు తో మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో యునైటెడ్ స్టేట్స్ నేవీ విభాగం కొనసాగుతోంది. నేవీ విభాగానికి 142.4 టీవీఆర్ రేటింగ్ ఉంది. తర్వాత స్థానంలో 114.2రేటింగ్ తో రష్యన్ వైమానిక దళం కొనసాగుతోంది.. 112.6 టీవీఆర్ రేటింగ్ తో యునైటెడ్ స్టేట్స్ ఆర్మీ కొనసాగుతోంది. 85.3 టీవీఆర్ రేటింగ్ తో యునైటెడ్ స్టేట్స్ మెరైన్స్ కొనసాగుతోంది. భారత వైమానిక దళం 64.9 టివిఆర్ రేటింగ్ తో ఆరవ స్థానంలో కొనసాగుతోంది.. వాస్తవానికి దేశాల ప్రకారం చూసుకుంటే అమెరికా మొదటి స్థానంలో.. రష్యా రెండవ స్థానంలో.. ఇండియా మూడో స్థానంలో ఉంది. 63.8 టివిఆర్ రేటింగ్ తో చైనా నాలుగో స్థానంలో.. ర్యాంకు పరంగా ఏడవ స్థానంలో ఉంది. పరేషన్ సిందూర్ తర్వాత భారత్ సొంత రక్షణపై మరింత దృష్టిపెట్టింది. స్వదేశీ ఆయుధాల తయారీకి ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలో సరికొత్త ఆయుధాలను వేగంగా తయారు చేస్తోంది. ఇక ఇటీవలికాలంలో సముద్ర రక్షణపైనా మోదీ దృష్టి పెట్టారు. ఈమేరకు వివిధ దేశాలలో పర్యటిస్తూ.. సముద్ర రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు భారత నౌకాదళాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఐఎన్ఎస్ మహేంద్రగిరిని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ జాతికి అంకితం చేశారు. ప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మించిన ఈ స్వదేశీ స్టెల్త్ ఫ్రిగేట్ భారతదేశ రక్షణ ఉత్పత్తి సామర్థ్యానికి మరో ముఖ్యమైన ఉదాహరణగా నిలిచింది. ఇది కేవలం ఒక నౌక కమిషనింగ్ మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం వైపు సాగుతున్న ప్రయాణంలో ఒక మైలురాయి. ఈ యుద్ధనౌక స్టెల్త్ టెక్నాలజీతో తయారైంది. దీని రూపకల్పనతో శత్రు రాడార్ల నుంచి సులభంగా గుర్తించడం కష్టం. బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్షిపణులు, అధునాతన గగనతల రక్షణ వ్యవస్థలు, జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ సామర్థ్యాలు దీనిలో భాగం. ఇవి బహుముఖ యుద్ధ పరిస్థితుల్లో నౌకను అత్యంత సమర్థవంతంగా మార్చుతాయి. ఆధునిక ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధమైన ఈ ఫ్రిగేట్ భారత నౌకాదళం మొత్తం సామర్థ్యాన్ని పెంచుతుంది.

ఐఎన్ఎస్ మహేంద్రగిరి ప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మించిన ఆరవ స్టెల్త్ ఫ్రిగేట్. ఈ ప్రాజెక్టు ద్వారా భారతదేశం విదేశీ సాంకేతిక సహాయం లేకుండా అధునాతన యుద్ధనౌకలను నిర్మించే సామర్థ్యాన్ని సాధించింది. స్వదేశీ నిర్మాణం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా, సాంకేతిక జ్ఞానం స్వంతం అవుతుంది. ఇది రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను పటిష్టం చేస్తుంది, భవిష్యత్తులో మరిన్ని నౌకల నిర్మాణానికి పునాది వేస్తుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వానికి భారతదేశం ఒక ముఖ్యమైన భరోసాగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ వాణిజ్యంలో 90 శాతం కంటే ఎక్కువ సముద్ర మార్గాల ద్వారా జరుగుతుంది. అందువల్ల సముద్ర భద్రతను కాపాడడం ఆర్థిక వృద్ధికి, జాతీయ భద్రతకు అవసరం. భవిష్యత్ యుద్ధాల్లో కొత్త సాంకేతికతలను స్వీకరించాలని సైనిక బలగాలకు రాజ్‌నాథ్‌సింగ్ సూచించారు. ఇది కేవలం ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనడానికి మాత్రమే కాకుండా, రేపటి మారుతున్న యుద్ధ వ్యూహాలకు సిద్ధం కావడానికి కూడా ముఖ్యం. ఐఎన్ఎస్ మహేంద్రగిరి ఆగమనం భారతదేశం సముద్ర రక్షణ వ్యూహాన్ని బలపరుస్తుంది. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, అధునాతన స్టెల్త్ ఫ్రిగేట్లు భారత్‌ను 'నెట్ సెక్యూరిటీ ప్రొవైడర్'గా మార్చడానికి సహాయపడతాయి. స్వదేశీ నిర్మాణం ఆర్థికంగా లాభదాయకం మాత్రమే కాకుండా, విదేశీ ఆధారిత్వాన్ని తగ్గిస్తుంది. భవిష్యత్తులో సముద్ర యుద్ధాలు మరింత సాంకేతికంగా మారే అవకాశం ఉంది. సముద్ర భద్రతను కాపాడడం ద్వారా భారతదేశం తన ఆర్థిక ప్రయోజనాలను రక్షించుకోవడమే కాకుండా, ప్రాంతీయ శాంతిని కాపాడే బాధ్యతను కూడా నెరవేర్చగలుగుతుంది. కొంతకాలంగా డిఫెన్స్ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ వింగ్ ను పూర్తిగా ఆధునికరిస్తోంది. కొత్త కొత్త ఆయుధాలను.. యుద్ధ విమానాలను.. మిస్సైల్స్ ను తయారు చేస్తోంది. అందువల్లే ఇండియా మూడో స్థానంలో ఉంది. ఇదే రేంజ్ గనక కొనసాగిస్తే భారత్ రష్యా స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉందని డిఫెన్స్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు.

## ఇండోనేసియా అధ్యక్షుడితో ప్రధాని మోదీ

ప్రధాని మోదీ సుపరిపాలనను ప్రశంసించడం ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి పెరుగుతున్న గౌరవానికి నిదర్శనం. రామాయణం, మహాభారతం, సంస్కృతం, గరుడ, బాలి వంటి భాగస్వామ్య చిహ్నాలు ఇరు దేశాల బంధానికి ప్రధాన పునాదులుగా మారాయి. 1965 యుద్ధ సమయంలో ఇండోనేషియా పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చింది. కానీ నేడు ప్రధాని మోదీ సమర్థవంతమైన విదేశాంగ విధానం కారణంగా, ఆ దేశం భారత్‌కు అత్యంత సన్నిహిత వ్యూహాత్మక భాగస్వామిగా మారింది. ఇందులో భాగంగా ఇరు దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందాలు జరిగాయి.

**బ్రహ్మోస్, అస్త్ర క్షిపణులు:** ఇండోనేషియా భారత్ నుండి 'బ్రహ్మోస్' సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకుంది. అలాగే భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వైమానిక క్షిపణి సామర్థ్యాల విజయం తర్వాత, ఇండోనేషియా 'అస్త్ర' ఎయిర్‌టుఎయిర్ క్షిపణులను కూడా కొనుగోలు చేసింది.

**సైనిక శిక్షణ:** ఇండోనేషియా సైనిక అధికారులకు భారతదేశపు ప్రతిష్టాత్మక నేషనల్ డిఫెన్స్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ లలో శిక్షణ ఇవ్వనున్నారు.

**సబాంగ్ పోర్ట్ అభివృద్ధి:** మలక్కా జలసంధి ముఖద్వారంలో, వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతంలో ఉన్న ఇండోనేషియా 'సబాంగ్ పోర్ట్' ను ఇరు దేశాలు ఉమ్మడిగా అభివృద్ధి చేయనున్నాయి. ఇది భారత్ చేపట్టిన గ్రేట్ నికోబార్ పోర్ట్ ప్రాజెక్ట్‌కు కేవలం 100 మైళ్ల దూరంలో ఉండటం విశేషం. దీనితో పాటు కోస్ట్ గార్డ్ సహకారం, బ్లూ ఎకానమీ మరియు హిందూ మహాసముద్రంలో సముద్ర వాణిజ్యంపై పటిష్టమైన ఫ్రేమ్‌వర్క్ ఖరారైంది.

**యూపీఐ క్యూఆర్ఐఎస్ అనుసంధానం:** భారతదేశపు UPI తరహా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఇండోనేషియాతో పంచుకోవడానికి భారత్ అంగీకరించింది. దీని ద్వారా భారత UPI మరియు ఇండోనేషియా QRIS వ్యవస్థలను అనుసంధానించనున్నారు. ఇది 'స్టార్టప్ ఇండియా మిషన్' కు కూడా ఊతం ఇవ్వనుంది.

**క్రిటికల్ మినరల్స్ & రేర్ ఎర్త్ మాగ్నెట్స్:** భారత సంస్థలైన NFTDC, మిడ్‌వెస్ట్ లిమిటెడ్ మరియు ఇండోనేషియాకు చెందిన PT PERMINAS ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. దీని ద్వారా ఇండోనేషియాలో స్టీల్, నికెల్ మరియు రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ల తయారీలో భారత్ పెట్టుబడులు పెట్టనుంది.

**అంతరిక్ష రంగం:** ఉపగ్రహ సాంకేతికత, రిమోట్ సెన్సింగ్ రంగాలలో సంయుక్త పరిశోధనల కోసం ఒప్పందం కుదిరింది. ఈ ఉపగ్రహ డేటా షేరింగ్ వల్ల వ్యవసాయ పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ మరియు కమ్యూనికేషన్ రంగాలకు ప్రయోజనం చేకూరుతుంది.

భారతదేశ సాఫ్ట్ పవర్ అనేది కేవలం యోగా, సంస్కృతికే పరిమితం కాకుండా విద్య, ఆరోగ్యం, ప్రజాస్వామ్య వ్యవస్థల విస్తరణకు వాడుకవుతోంది.

**ఐఐఎం బెంగళూరు ఓవర్సీస్ క్యాంపస్:** ఇండోనేషియాలోని సింఘసారీ సెజ్ లో ఐఐఎం బెంగళూరు తన మొదటి విదేశీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఆసియాన్ దేశాల్లో భారత్ ప్రభావం మరింత పెరగనుంది.

**ఈవీఎం ల తయారీకి సహాయం:** ప్రపంచంలోనే అతిపెద్ద మరియు మూడవ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్‌ఇండోనేషియాల ఎన్నికల కమిషన్ల మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ద్వారా ఇండోనేషియా సొంతంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను అభివృద్ధి చేసుకోవడానికి భారత్ సాంకేతిక సహాయం అందిస్తుంది.

**ఆరోగ్యం, ఆహార భద్రత:** ఇండోనేషియాలోని 28 కోట్ల మంది పౌరులకు తక్కువ ధరకే భారతీయ మందులు అందుబాటులోకి రానున్నాయి. అలాగే భారతదేశపు 'మధ్యాహ్న భోజన పథకం', 'పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్' నమూనాలను భారత్ వారితో పంచుకుంది. ఆహార భద్రతలో భాగంగా 100 టన్నుల హైక్వాలిటీ "DWR 162" గోధుమ విత్తనాలను భారత్ ఇండోనేషియాకు సరఫరా చేయనుంది.

**విపత్తు నిర్వహణ:** ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువగా సంభవించే దేశాలు కావడంతో భారత NDMA, ఇండోనేషియా BNPB ల మధ్య ఒప్పందం కుదిరింది. దీని ద్వారా టెక్నాలజీ ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు.

ప్రధాని మోదీ ఆశయమైన "వికాస్ భీ, విరాసత్ భీ" ఫ్రేమ్‌వర్క్ కింద, ఇండోనేషియాలోని యోగ్యకర్తలో ఉన్న 9వ శతాబ్దపు పురాతన యునెస్కో ప్రపంచ వారసత్వ హిందూ దేవాలయమైన 'ప్రాంబనన్ టెంపుల్ కాంప్లెక్స్' పునరుద్ధరణ మరియు పరిరక్షణకు భారతదేశం సహాయం ప్రకటించింది. ప్రధాని మోదీ ప్రారంభించిన మహాసాగర్ (MAHASAGAR) విజన్ ఆధారంగా ఇండోపసిఫిక్ ప్రాంతంలో భద్రత, స్థిరత్వం మరియు సమగ్ర వృద్ధిని సాధించడంలో ఈ పర్యటన మరియు చారిత్రక ఒప్పందాలు అత్యంత కీలకమైనవని విశ్లేషకులు భావిస్తున్నారు.

## నరహంతకుడి అంతం

అయితే అసలు కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. జూలై 10 అర్ధరాత్రి జరిగిన ఈ దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. తనపై నమోదైన పోక్సో కేసుపై తీవ్ర ఆగ్రహంతో రాజ్‌కుమార్ ప్రతీకార దాడికి దిగినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ముందుగా షాబాద్ పట్టణంలో పోక్సో కేసుకు సంబంధించిన మైనర్ బాలిక తల్లి, నాయనమ్మపై దాడి చేసి వారిని హత్య చేశాడు. అనంతరం ఆ మైనర్ బాలికను అఖిల్ సాగర్ చెరువు ప్రాంతానికి తీసుకెళ్లి గొంతుకోసి చంపాడు. అక్కడితో ఆగకుండా తన ఇంటికి వెళ్లిన రాజ్‌కుమార్, భార్యతో పాటు తన ఇద్దరు పిల్లలను కూడా అత్యంత దారుణంగా హత్య చేశాడు. ఇలా మూడు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం ఆరుగురిని హత్య చేసి పరారయ్యాడు. ఒకే రాత్రిలో జరిగిన ఈ వరుస హత్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. పోలీసులు ఈ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని పట్టుకునేందుకు మొత్తం 12 ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. తెలంగాణతో పాటు కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టారు. రాజ్‌కుమార్ కోసం లుకౌట్ నోటీసులు జారీ చేయడంతో పాటు అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.2 లక్షల నగదు బహుమతి కూడా ప్రకటించారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, సెల్‌ఫోన్ వివరాల ఆధారంగా పోలీసులు అతడి కదలికలను గుర్తించే ప్రయత్నం చేశారు. హత్యలు చేసిన అనంతరం రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి "నేను కూడా చనిపోతున్నా" అని చెప్పినట్లు సమాచారం. అనంతరం తిమ్మాపూర్ రైల్వే ట్రాక్ వద్ద ఆత్మహత్య చేసుకున్నట్లు నమ్మించే ప్రయత్నం చేసి అక్కడి నుంచి తప్పించుకున్నాడు. దీంతో అతడి కోసం పోలీసులు మరింత ముమ్మరంగా గాలింపు చేపట్టారు. అయితే చివరకు అతడు తన మేనమామ ఊరైన కొత్తూరు మండలం పెంజర్లలో మృతదేహంగా కనిపించడం కేసులో కీలక మలుపుగా మారింది.

రాజ్‌కుమార్ మృతితో ఈ కేసులో ప్రధాన నిందితుడి కోసం సాగిన గాలింపు ముగిసినప్పటికీ, హత్యలకు దారితీసిన పూర్తి పరిస్థితులు, అతడు ఆత్మహత్యకు పాల్పడిన ఖచ్చితమైన కారణాలు, పరారీలో ఉన్న సమయంలో ఎక్కడెక్కడ తిరిగాడనే అంశాలపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక, ఫోరెన్సిక్ ఆధారాలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన తెలంగాణలో ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న అత్యంత దారుణమైన సామూహిక హత్యల కేసుల్లో ఒకటిగా నిలిచింది. రంగారెడ్డి జిల్లా షాబాద్ ఆరు హత్యకేసుల హంతకుడు రాజ్‌కుమార్ మరణించాడు. కొత్తూరులో రాజ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. జూలై 10న భార్య, పిల్లలతో పాటు ఆరుగురిని నిందితుడు దారుణంగా చంపేశాడు. ఆ తర్వాత నుంచి కనిపించకుండ పోయాడు. అతడి కోసం పోలీసులు తీవ్రంగా గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే మరణించడం గమనార్హం.

## 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ



**జయభేరి, హైదరాబాద్, జూలై 13 :**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)కు కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణ బీజేపీ సోమవారం 'సింగరేణి భరోసా యాత్ర'ను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తదితర నేతలు ఈ రెండు రోజుల యాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ యాత్రలో భాగంగా నాలుగు జిల్లాల్లోని సింగరేణి గనుల కార్మికులను కలిసి, సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించనున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. తాడిచెర్ల2 బొగ్గు బ్లాక్ కేటాయింపు వల్ల సింగరేణి దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి బలం చేకూరుతుందని, దీంతో కార్మికుల్లో విశ్వాసం పెరిగిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. యాత్ర ప్రారంభానికి ముందు మాట్లాడిన రాంచందర్ రావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ఈ కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం సింగరేణిని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తాడిచెర్ల2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బొగ్గు బ్లాక్‌లు వేలం ద్వారా కేటాయించాల్సి ఉన్నప్పటికీ, చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, న్యాయ సలహా తీసుకున్న అనంతరం మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు తాను ప్రధానితో చర్చించి ఈ కేటాయింపును సాధించామని చెప్పారు.

# యాదగిరిగుట్టలో రామలింగేశ్వరుడికి అభిషేకాలు

- శ్రీలక్ష్మి నరసింహ స్వామి నిత్యరాబడి రూ.27.72 లక్షలు

**జయభేరి, యాదగిరిగుట్ట, జులై 13:**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో రామలింగేశ్వరుడికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**శ్రీనారసింహుడికి నిత్యపూజలు..**

శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారికి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్య కల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం,వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.





అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శ్రీనారసింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా సోమవారం రూ.27,72,167 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,22,800,బ్రేక్ దర్శనం ద్వారా రూ.86,700, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాల ద్వారా రూ.89,000, వీఐపీ దర్శనం ద్వారా రూ.2,28,600, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.4,09,500, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.37,548,ప్రసాద విక్రయం ద్వారా రూ.7,53,780, కల్యాణకట్ట ద్వారా రూ.61,000తో పాటు వివిధ శాఖలు,పాతగుట్ట ఆలయం ద్వారా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌కు భేరి ఈశ్వర్ సవాల్

- మల్లారెడ్డితో చీకటి ఒప్పందాలపై ఆధారాలు బయటపెడతానని వ్యాఖ్య
- బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలి' అంటూ విమర్శలు

**జయభేరి, మేడ్చల్ :**




మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌పై మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్ తీవ్ర ఆరోపణలు చేస్తూ సవాల్ విసిరారు. తనకు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక సస్పెన్షన్ లేఖ అందలేదని, పార్టీ పేరుతో బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ తనపై కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. గుండ్లపోచంపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భేరి ఈశ్వర్ మాట్లాడుతూ మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డితో డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ చీకటి ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు.మల్లారెడ్డితో జరిగిన లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను త్వరలోనే కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పిస్తానని తెలిపారు.

తాను దళిత నాయకుడినే కారణంతోనే తనను రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని భేరి ఈశ్వర్ ఆరోపించారు. ఓ మంత్రి సమక్షంలోనే వజ్రేష్ యాదవ్ మల్లారెడ్డికి అనుకూలంగా మాట్లాడి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ దెబ్బతినేలా డిసిసి అధ్యక్షుడి వ్యవహారశైలి ఉందని పేర్కొన్నారు. జిల్లా కమిటీని 120 మంది సభ్యులతో ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని ఆరోపించారు. జిల్లా పార్టీని సమిష్టిగా నడపకుండా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని, బీసీ నాయకుడి ముసుగులో దళిత నాయకులు ఎదగకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్య పద్ధతులు కనిపించడం లేదని, వ్యక్తిగత ఆధిపత్య ధోరణి పెరిగిందని అన్నారు. మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో వజ్రేష్ యాదవ్‌కు అనుకూలంగా ఉన్న వ్యక్తికి అధ్యక్ష పదవి కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ 17 మంది కార్పొరేటర్లు పీసీసీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై పీసీసీ విచారణ కూడా నిర్వహించిందని, ఆ పరిణామాలే జిల్లా అధ్యక్షుడి వ్యవహారశైలికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. సమయం వచ్చినప్పుడు మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డితో తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్‌కు ఉన్న చీకటి ఒప్పందాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకొస్తానని భేరి ఈశ్వర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలంటే నాయకత్వం పారదర్శకంగా వ్యవహరించాలని, వ్యక్తిగత కక్షలతో కాకుండా పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్, గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు గారిసెల సురేందర్ ముదిరాజ్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు లక్ష్మి, శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఆలయ చైర్మన్ గడిలా కృష్ణారెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకుడు కావేరి శేఖర్, మాజీ ఎంపీటీసీ సుంకరి శంకర్, మాజీ వార్డు సభ్యుడు సుంకరి కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకుడు నవీన్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్ల నాగరాజు, సురేష్ రెడ్డి, బట్టికడి విజయ్, సంపత్ యాదవ్, జంగిటి మల్లేష్ తదితరులు పాల్గొని భేరి ఈశ్వర్‌కు మద్దతు తెలిపారు.

# సంక్షేమ–అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి

- సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను ప్రతి ఇంటికీ వివరించాలి: డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మేడ్చల్ డివిజన్‌కు చెందిన కనకాల శివకుమార్ (బిపిటి రాజు)ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని తోటకూర వజ్రేష్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, కిష్టాపూర్-పూడూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా మేడ్చల్ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు చేరేలా చర్యలు చేపడుతోందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా సక్రమంగా అందించలేదని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల పంపిణీ నిరంతరంగా కొనసాగుతోందని తెలిపారు. దీంతో లక్షలాది మంది పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పని చేయాలని వజ్రేష్ యాదవ్ సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజాపాలనపై అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఖాన్ (యూసుఫ్), జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ, మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ జాకట దేవరాజ్, గోనె మహేందర్ రెడ్డి, నడికొప్పు రంజిత్ ముదిరాజ్, సింగరేణి పోచయ్య, సద్ది సుదర్శన్ రెడ్డి, పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, సద్ది ప్రకాష్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ సర్వం సిద్ధం

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ సర్వం సిద్ధం చేసినట్లు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. పాఠశాలలు, అంగన్ వాడీలలో ఈ మాత్రలను పంపిణీ చేయనట్లు ఆయన తెలిపారు.96.8 లక్షల మంది పిల్లలకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ మాత్రలను అందజేయనుందన్నారు. ఆరోగ్య, విద్య, మహిళ శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

# 5 గ్రామాలలో 'సర్' సమీక్ష సమావేశం

- ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం సమావేశాలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్నచింతకుంట మండలం లో సోమవారం సర్ ప్రక్రియలో భాగంగా ఐదు గ్రామాలలో సమీక్ష సమావేశాలను నిర్వహించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ ఆదేశానుసారం మీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని దమగ్నాపూర్ సీతారాంపేట నెల్లికొండి పెద్ద వడ్డేమాన్ చిన్న వడ్డెమాన్ గ్రామాలలో ఈ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఐదు గ్రామాల సర్ ఇన్చార్జి ఎద్దుల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మండల యూత్ అధ్యక్షులు రంజిత్ రెడ్డి నెల్లికొండి సర్పంచ్ యాదయ్య చిన్న వడ్డెమాన్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అమరేష్ తిమ్మారెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లి లాంటి మహిళపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

**జయభేరి, యాదగిరిగుట్ట, జులై 13 :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌పైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ఈశ్వరమ్మపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం స్థానిక పీఎస్‌లో శివచరణ్‌రెడ్డిపైన యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. బీసీ మహిళ అని కూడా చూడకుండా, తల్లి లాంటి మహిళపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వెనుకబడిన కులాలవారు పెద్ద పదవులు నిర్వహిస్తే ఓర్వలేనితనంతో ఇలా దిగజారి మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే శివచరణ్‌రెడ్డిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు భీమగాని నర్సింహ గౌడ్,జక్కుల చంద్రయ్య యాదవ్,గుణగంటి బాబురావు గౌడ్, శ్రీశైలం, భీమగాని వెంకటేష్, మాటూరి సురేష్, ఆరె సుధాకర్,నవీన్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్‌గా పదవీకాలాన్ని పొడిగించాలి

- తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కో-ఆపరేటీవ్ సంస్థ చైర్మన్‌గా ముత్తినేని వీరయ్య పదవీకాలాన్ని పొడిగించాలి



**జయభేరి, యాదాద్రి భువనగిరి :**

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటీవ్ సంస్థ చైర్మన్‌గా ముత్తినేని వీరయ్య పదవీ కాలాన్ని పొడిగించాలని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడిదేల నరేష్ కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆయన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ముత్తినేని వీరయ్య విద్యవేత్త అని,మంచి గుణమున్న వ్యక్తి అని తెలిపారు. వికలాంగులకు ఆత్మ బంధుగా ఉంటూ వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి నిత్యం ప్రజల్లో ఉండడమే కాకుండా వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. పలు జిల్లాల్లో ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహించి తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందారన్నారు. అలాంటి ముత్తినేని వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటీవ్ సంస్థ చైర్మన్‌గా తన పదవీ కాలాన్ని పొడిగిస్తే వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని,అంతేకాకుండా వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలను అందించేందుకు కృషి చేస్తారన్నారు. దాదాపు గత 20 ఏళ్లకుపైగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో భువనగిరి నర్సింగ్ రావు, కారింగుల యాదగిరి, అన్వర్, జాలపు సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులందరూ వేసుకోవాలి



**జయభేరి, యాదగిరిగుట్ట, జులై 13 :**

ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులందరూ తప్పనిసరిగా వేసుకోవాలని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్ తెలిపారు. జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యాదగిరిగుట్ట పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు నట్టల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ జాగ్రత్తగా ఉండాలని,జ్వరం, చికెన్‌గున్యా,డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని,భోజనం చేసేప్పుడు తప్పనిసరిగా చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ యాదవ్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, కౌన్సిలర్లు,డాక్టర్. హరీష్, సీహెచ్‌వో రంగారావు, ఎంపీహెచ్ఏ ఆశా తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం

**జయభేరి, ఏలూరు, జూలై 13 :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన హెలికాప్టర్‌లో ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా వీక్షించారు. స్పిల్‌వే నుంచి గోదావరి వరద నీటి ప్రవాహాన్ని, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య జరుగుతున్న పనులను ఆయన విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు.అనంతరం, క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం (ఈసీఆర్ఎఫ్)లోని గ్యాప్ 1, గ్యాప్ 2 పనులతో పాటు, నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, పనుల వివరాలను అధికారులు సీఎంకు వివరించారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఆయన వెంట జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులు ఉన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

# రాష్ట్రంలో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- కొత్తకోటలో ముఖ్యమంత్రి రాక సందర్భంగా కలెక్టర్, ఎస్పీ లతో కలిసి ఎమ్మెల్యే హెలి ప్యాడ్ పరిశీలన

**జయభేరి, దేవరకద్ర :**



రాష్ట్రంలో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యను అందించడానికి ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. ఈనెల 15న కొత్తకోట పట్టణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రారంభించేందుకు వస్తున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితర అధికారులతో కలిసి పాఠశాల భవనాన్ని, జరుగుతున్న ఏర్పాట్లను, హెలి ప్యాడ్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీలతో కలిసి విలేకరుల సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తూ, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి విద్యా శాఖను తన వద్దనే పెట్టుకుని, గత ప్రభుత్వంలో విధ్వంసమైన విద్యా శాఖలో సమూల మార్పులు తీసుకు వస్తున్నారన్నారు.



అందులో భాగంగా ప్రభుత్వ విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తూ, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిజ్ఞానాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని, ఏఐ కోర్సులు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమెజాన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుందన్నారు. సాంకేతిక నైపుణ్యాలు అలవడేలా డిజిటల్ లెర్నింగ్, మరియు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారన్నారు. మన నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, నెక్స్ట్ అకాడమిక్ ఇయర్ కల్లా స్కూల్ నిర్మాణం పూర్తయి, క్లాసెస్ ప్రారంభమవుతాయన్నారు.గత ప్రభుత్వం విద్యాశాఖను ఏమాత్రం పట్టించుకోలేదు, గత ప్రభుత్వంలో..ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు పడ్డాయని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవేదన వ్యక్తపరిచారు.కొత్తకోట పట్టణంలో బాలికల పాఠశాల ఎంతో అధ్వాన పరిస్థితిల్లో ఉండేది, కేవలం రెండు తరగతి గదులు మాత్రమే ఉండేవి, అవి కూడా పెచ్చులు వుడుతుంటే. చెట్ల కింద విద్యార్థులు చదువుకునే పరిస్థితులు ఉండేవన్నారు. మూత్రశాలలు సైతం లేవన్నారు.ఆ పరిస్థితులు చూసి, ఆనాడు స్కూల్ నియమిస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట మేరకు.. సి ఎస్ ఆర్ నిధులు మరియు, కొందరి దాతల సహకారంతో గర్ల్స్ హై స్కూల్ భవనాన్ని నిర్మించాం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభించుకోబోతున్నామన్నారు. స్కూల్ కు సంబంధించిన చిన్న కార్యక్రమానికి ఆహ్వానమిస్తే, ఆహ్వానానికి స్పందించి వెంటనే ముఖ్యమంత్రి విచ్చేస్తున్నారంటే, ముఖ్యమంత్రి విద్యాకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ఈనెల 15వ ముఖ్యమంత్రి ఉదయం 11:30 అమర్ రాజా రెండో యూనిట్ ప్రారంభోత్సవానికి వస్తున్నారన్నారు. అనంతరం అక్కడి నుండి బై రోడ్డు ద్వారా కొత్తకొటకు మధ్యాహ్నం 1:30గంటలకు చేరుకుని, బాలికల పాఠశాల ను ప్రారంబిస్తారన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా, పాఠశాల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో ముఖ్యమంత్రి మమేకమవుతున్నారని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బస్వాయిపల్లి లో 'సర్' పై సమీక్ష

- ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం సమావేశం

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం బస్వాయిపల్లిలో సోమవారం 'సర్' ప్రక్రియలో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆదేశానుసారం ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 'సర్' ప్రక్రియ ఇంకా వేగంగా చేయాలని మండల డిప్యూటీ తహసిల్దార్ దీపిక సూచించారు. ఈ సందర్భంగా 'సర్' ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయసుధ, సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ గోవర్ధన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రవర్దన్ రెడ్డి, శ్రీహరి, బిఎల్వోలు, విజయశాంతి, సింధు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీ బ్రేక్ లో నాయకులతో సరోజ్ రెడ్డి రాజకీయ చర్చ



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మండల కేంద్రంలో సోమవారం నియోజకవర్గ పర్యటన ముగింపు సందర్భంగా అన్ని పార్టీల నాయకులతో హైకోర్టు న్యాయవాది, దేవరకద్ర నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి కాసేపు రాజకీయ చర్చ నిర్వహించారు. టీ బ్రేక్ లో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయంగా అన్ని విషయాలను ఆయన నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్పటిక లింగేశ్వర స్వామికి ఆరుద్ర నక్షత్ర పూజ



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సోమవారం స్పటిక లింగేశ్వర స్వామి (కాశీ విశ్వేశ్వర స్వామి) వారికి ఆరుద్ర నక్షత్ర మరియు మాస శివరాత్రి సందర్భంగా ప్రదోషకాలంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ హరి శంకర తరిమల వారి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకాదశి రుద్రాభిషేకం మరియు విశేష ద్రవ్యాభిషేకం పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎస్ వి కే రఘు శ్రీకాంత్ మరియు భారత్ మాల రోడ్డు కన్స్ట్రక్షన్ వారితోపాటు స్థానిక భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నులి పురుగుల నివారణ మాత్రలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అన్నారు.ప్రతి చిన్నారికి తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోను కాకుండా ప్రభుత్వ సూచనల మేరకు పిల్లలకు మాత్రలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు మాదగోని కృష్ణ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,మెరిక శంకరయ్య,వైద్య ఆరోగ్య శాఖ ANM లు లలిత,రామలక్ష్మి,ఆశా కార్యకర్తలు ,అంగన్‌వాడీ టీచర్లు,పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాయర్ కంపెనీ నూతన ఉత్పదాన "ట్రాన్స్" ఆవిష్కరణ

**జయభేరి, పరకాల, జులై 13:**




వ్యవసాయ రంగంలో నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్న బాయర్ కంపెనీ నూతన వ్యవసాయ ఉత్పదాన "ట్రాన్స్" ను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ది ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు ఘనంగా ఆవిష్కరించారు. వరంగల్ శివనగర్ లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అశోక్ రెడ్డి, విక్రమ్, సతీష్, శివేష్ లతో పాటు ఎరువులు -పురుగుమందుల వ్యాపారులు, డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి నాగుర్ల వెంకటేశ్వర్లు, సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, "ట్రాన్స్" ఉత్పత్తి ఆధునిక వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిందని,పంటల ఆరోగ్యవంతమైన పెరుగుదలతో పాటు అధిక దిగుబడులు సాధించేందుకు ఇది రైతులకు ఉపయోగపడుతుందనిపత్తి పంటలో వచ్చే ప్రధాన రసం పీల్చే పురుగుల నివారణ కోసం, పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమ పురుగులు నివారణను, రసం పీల్చడాన్ని త్వరగా ఆపి, వాటి సంఖ్యను వెంటనే తగ్గించడంతొ పాటు పంటను దీర్ఘకాలం గా రక్షిస్తుందని తెలిపారు. ట్రాన్స్ వినియోగ విధానం, మోతాదు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డీలర్ లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న డీలర్లు కొత్త ట్రాన్స్ పై ఆసక్తి వ్యక్తం చేసి,తమ సందేహాలను సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.



## ఆరుద్ర నక్షత్ర సందర్భంగా శివుడికి పూజలు

- మఠం సురేష్ స్వామి ఆధ్వరంలో పూజలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలో సోమవారం స్థానిక శివాలయంలో ఆరుద్ర నక్షత్ర కలసి రావడం అత్యంత పుణ్యకరమైన పర్వదినం కావడం వల్ల శివలింగానికి పంచామృతాలతో మహన్యాస రుద్రాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలశ పూజ, గణపతి పూజ, మరియు అమ్మవారికి కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహా శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర మరియు వివిధ రకాల పండ్లతో రుద్రం, నమకం, చమకంతో అభిషేకాలు మరియు బిల్వాష్టకం, శివాష్టకం, లింగాష్టకం, నైవేద్యం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమములు నిర్వహించారు. అర్చకుడు శ్రీ మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పూజా కార్యక్రమానికి శివుడికి ఇష్టమైన సోమవారం ఆరుద్ర నక్షత్రం ఒకే రోజు రావడం చాలా అరుదు అని ఆయన అన్నారు. ఇటువంటి రోజున శివుడిని పూజిస్తే సమస్త కోరికలు సిద్ధిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణ

**జయభేరి, వర్గల్, జులై 13 :**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం వర్గల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వర్గల్ గ్రామ సర్పంచ్ జయభారతి రాజ్‌కుమార్ ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విజయ మోహన్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి అన్నపూర్ణ, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయినులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయభారతి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువత తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో పోషకాహార లోపం తగ్గి, ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. ప్రజలు అపోహలను నమ్మకుండా ప్రభుత్వ వైద్యుల సూచనల మేరకు మాత్రలు వినియోగించాలని కోరారు.

# వివోఏల సమస్యలు పరిష్కరించి తక్షణమే న్యాయం చేయాలి

- 18 వేల రూపాయల వేతనం చెల్లించాలి

**జయభేరి, కొండమల్లేపల్లి :**



కొండమల్లేపల్లి గత 25 సంవత్సరాలుగా గ్రామస్థాయిలో ఐకెపి విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్లు (వివోఏ) లుగా పనిచేస్తూ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో కీలకపాత్ర వివో ఏలదేనని అధ్యక్షులు రమావత్ రాజు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కొండమల్లేపల్లి మండల సమాఖ్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్స్ ను వినతి పత్రంలో అందజేశారు.వివో ఏలకు నెలకు 18 వేల జీతం చెల్లించాలని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు , 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం గ్రామ సంఘం నుండి వేతనాలు పెంచాలని అన్నారు. ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆదాయం లేని గ్రామ సంఘాలకు 20 లక్షల రూపాయల స్పెషల్ ఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. పని భారం ఎక్కువ కావడంతో చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన చెందారు. ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శారద, కోశాధికారి బి సంధ్య, వివో ఏలు లలిత, స్వామి, భగుడు, బాబు, సరిత, అనిఫా, నాగమణి, లింగమ్మ, అంజమ్మ, ముత్యాలి, ధనలక్ష్మి, రాణి, లక్కు నాయక్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఫార్మాసిటీ స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గని శెట్టి డిమాండ్




**జయభేరి, పరవాడ:**

ఫార్మా సిటీలో టోరెంట్ ఫార్మా పరిశ్రమలో సల్ఫ్యూరిక్ యాసిడ్ పడి ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. ఎన్. నాగరాజు కెమిస్ట్ ముఖంపై కుడి భుజం పైన కాలిన గాయాలయ్యాయి. దీనిపై సమగ్ర విచారణ చేసి గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం తెల్లవారు జరిగిన ఈ ప్రమాదంలో సల్ఫ్యూరిక్ యాసిడ్ ఫస్ట్ ఫ్లోర్ కి కింది నుండి చైన్ సహాయంతో ఫస్ట్ ఫ్లోర్ కి తరలిస్తుండగా ఒక్కసారిగా చైన్ తెగిపోవడంతో ఒక్కసారిగా డ్రమ్ము కిందపడి పగిలిపోవడంతో ఆ పక్కనే ఉన్న నాగరాజు మరో కార్మికులకు గురయ్యారు. దీనిపై సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు.. నిందితుడి అరెస్ట్

జయభేరి, హుజూరాబాద్: జూలై 13 :

హుజూరాబాద్ లోని మామిండ్లవాడకు చెందిన చింత సునీత(35) హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు హుజూరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి సోమవారం తెలిపారు. హత్య జరిగిన కేవలం 36 గంటల్లోనే ఈ కేసును చేయించినట్లు వివరించారు. సోమవారం హుజూరాబాద్ పోలీసు స్టేషన్ లో హత్య కేసు వివరాలను ఆమె వెల్లడించారు. హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన చింత సునీత (35) గత కొంతకాలంగా హుజూరాబాద్ మామిండ్లవాడలో నివాసం ఉంటుంది. ఆమె భర్త కుమార్ మృతి చెందగా, గత ఐదు సంవత్సరాలుగా మోతే కిరణ్ తో సహజీవనం చేస్తుంది. వీరిద్దరు మామిండ్లవాడ గ్యాస్ గోదాం సమీపంలో ఓ అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. సునీత తన పక్కన ఉన్న ఇంట్లో ముతోజు భాగ్య అనే మహిళతో స్నేహం పెంచుకుందన్నారు. తరచూ వీరిద్దరు కలిసి తిరుగుతుండటంతో సునీత వ్యభిచారం చేస్తుందనే అనుమానం కిరణ్ కలిగిందన్నారు. ఈ అనుమానంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవన్నారు. ఈ నెల 10న కిరణ్, సునీత ఇద్దరు కలిసి మద్యం సేవింవారన్నారు. ఇదే విషయమై మళ్లి గొడవ జరగడంతో ఆగ్రహానికి గురైన కిరణ్ ముందుగా సునీత గొంతును చేతులతో పిసికి, అనంతరం చిర ముక్కతో గొంతు బిగించి, కాలితో మెడపై తొక్కి హత్య చేశాడన్నారు. ఎవరికి తనపై అనుమానం రాకుండా ఉండేందుకు సునీత మృత దేహన్ని ఎత్తుకొని వెళ్లి తన స్నేహితురాలైన ముతోజు భాగ్య ఇంటి సమీపంలోని బావిలో పడేశాడన్నారు. సునీత ధరించిన లో దుస్తులు (ప్యాంట్, డ్రాయర్) ను బావికి సమీపంలోని చెట్టు వద్ద పడవేసి, అక్కడి నుంచి పరారై కరీంనగరకు వెళ్లిపోయాడని పేర్కొన్నారు. సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 13న సోమవారం హుజూరాబాద్ కు తిరిగి వచ్చాడనే పక్కా సమాచారం అందటంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, స్వచ్ఛందంగా నేరాన్ని ఒప్పుకున్నాడన్నారు. సంఘటన జరిగిన ఇంటిని, మృతదేహాన్ని పడవేసిన బావిని, దుస్తులు పడవేసిన స్థలాన్ని చూపించాడన్నారు. సంఘటన స్థలం నుంచి పగిలిన గాజులు, గాజు ముక్కలు, పుస్తెల పూసలు, కాలి పట్టి తదితర కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే బావి సమీపంలో పడవేసిన మృతురాలి లో దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కేసు దర్యాప్తు కొనసాగుతోందని వివరించారు. మహిళ హత్య కేసును కేవలం 36 గంటల్లోనే ఛేదించి నిందితుడిని పట్టుకున్నామన్నారు. సిఐ కరుణాకర్, ఎస్ఐ లు రవి, శ్రీనివాసరావు, సిబ్బంది మోహన్, అవినాష్, మహేందర్, శ్రీధర్, అనిల్ లను ఏసిపి అభినందించారు.



# ఆర్థిక సహాయం అందజేసిన వడ్త్య రమేష్

జయభేరి, నేరేడుగోమ్ము :

నేరేడు గోమ్ము మండలం ధర్మ రెక్య తండా BRS పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన అభ్యర్థికి ఆర్థిక సహాయం అందజేత BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ధర్మ రెక్య తండా BRS పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి స్వల్ప ఓట్లు తేడాతో ఓటమి పాలైన BRS పార్టీ ధర్మ రెక్య తండా నాయకులు ఆదేశానుసారం కొంత మొత్తం ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక సంస్థలు ఎన్నికలో తమ స్వంత ఆస్తుల ను అమ్ముకొని పోటీ చేసి స్వల్ప ఓట్లు తేడాతో పరాజయం పాలైన అభ్యర్థి చందా నాయక్ తిరిగి తమ జీవనం కొనసాగడం కోసం ఆటో ఇప్పించాలనీ తండా పార్టీ నాయకులు పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నీ కోరగా వారిని ఆదుకోవడం కోసం ఆటో కు అయ్యే దాంట్లో కొంత నగదును ఆయనకు ధర్మ రెక్య తండా పార్టీ నాయకులు తండా ప్రజల చేతుల మీదుగా వారికి అందించడం జరిగింది. అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేరడగొమ్మ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, ధర్మ రెక్య తండా మాజీ సర్పంచ్ చెన్న నాయక్, పేర్వల మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచ్ అజ్మ పురం రామకృష్ణ, కేతవత్ పుల్ సింగ్ నాయక్, అనిల్, తండా ప్రజలు పాల్గొన్నారు.





# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

■ కందుకూరి నరేష్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు

జయభేరి, పరకాల, జులై 13:

రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గ బాధ్యులు, టీ ఎన్ ఎస్ ఎఫ్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కందుకూరి నరేష్ డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారని, బకాయిలు విడుదల కాకపోవడంతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల నుంచి ఫీజుల కోసం ఒత్తిడి పెరుగుతుండటంతో విద్యార్థులు పరీక్షలు రాయడం, సర్టిఫికెట్లు పొందడం, ఉన్నత విద్యను కొనసాగించడం వంటి విషయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది ప్రభుత్వ సంక్షేమ పథకం మాత్రమే కాకుండా, అర్హులైన విద్యార్థుల హక్కు అని ఆయన అన్నారు. ఈ హక్కును సంవత్సరాల పాటు ఆలస్యం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రభుత్వం ఇకపై ఆలస్యం చేయకుండా రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులు తమ చదువులను నిరాటంకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# స్థానిక ఓటర్లు అందరూ భాగస్వాములు కావాలి

జయభేరి, సైదాపూర్ :

సైదాపూర్ మండలంలోని వెన్కేపల్లి గ్రామంలో సర్ (SIR) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దొంత సుధాకర్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నికల కమిషన్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న SIR కార్యక్రమంలో స్థానిక ఓటర్లు అందరూ భాగస్వాములు అవ్వాలని.. గ్రామంలోని ఓటరు జాబితాను పరిశీలించి, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అదే విధంగా రెండు చోట్ల ఉండే ఓటర్లను తొలగించే విధంగా బి.ఎల్.ఓ లు కృషి చేయాలని నకిలీ ఓట్లను సైతం పూర్తిగా డిలీట్ చేసే విధంగా చూడాలని స్థానిక BLO లకు సూచించారు.. అలాగే ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను సక్రమంగా మ్యాపింగ్ చేయడం ద్వారా ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఓటర్ ను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో AMC వైస్ ఛైర్మన్ న్యాదండ్ల రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, గుంటి స్వామి, మ్యాకల రాజు, AMC డైరెక్టర్ వెంకటేశం, గ్రామ సర్పంచ్ మునిపాల సునీత రవి, ఉప సర్పంచ్ కాగితపు వినయ్, గ్రామ శాఖ అధ్యక్షులు వెల్ది రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రావు, బి.ఎల్.ఓ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



# చాడ కొండల్ రెడ్డిని ఘనంగా సన్మానం



జయభేరి, సైదాపూర్ :

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ SIR ప్రక్రియలో భాగంగా రామచంద్రపురం గ్రామంలో పర్యవేక్షించడం జరిగినది. అర్హులైన ఓట్లను ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని అలాగే కొత్తగా అర్హులైన వారి ఓట్లను చేర్చాలని తెలియచేసినారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ సీనియర్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, చాడ కొండల్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం సమ్మయ్య, ఆకుల రమేష్, బొల్లం రామచందర్, ఎండి గౌష్ పాషా, సుంకరి ఐలయ్య, సుంకరి రవి, ఎగ్గోజి సదానంద చారి, ఎండి యాకూబ్, కొట్ట కొమురెల్లి పున్నం సదయ్య, BLO పున్నం తిరుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవం



జయభేరి, గుడిపల్లి :

జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందించడం జరిగింది. గుడిపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరికీ ఈ మాత్రలు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టడం జరిగింది . అందులో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిన గుడిపల్లి పీహెచ్ సి డాక్టర్ ప్రియాంక విద్యార్థిని విద్యార్థులందరికీ నూలు పురుగుల నిర్మూలన గురించి సంబంధించిన ట్యాబ్లెట్ ఆల్బెండజోల్ వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల ఎం ఈ ఓ సముద్రాల శీనయ్య జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రెటరీ విజయ్ రెడ్డి, గుడిపల్లి గ్రామ ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ మోపురి ఆంజనేయులు, వడ్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆశ వర్కర్లు, PHC సిబ్బంది గోవిందు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ వీడ్కోలు సమావేశం

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ), దేవరకొండలో నాన్ టీచింగ్ విభాగంలో రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎ.కల్పన ఓడి (ఆన్ డ్యూటీ) మీదా మిర్యాలగూడలోని కే ఎన్ ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్తున్న సందర్భంగా కళాశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ మాట్లాడుతూ కళాశాలకు సంబంధించి ఏ పనిని అప్పగించిన సమర్థవంతంగా నిర్వహించి కళాశాల అభివృద్ధికి దోహదపడ్డారు అని అన్నారు.ఏ ప్రాంతంలో పనిచేసిన కూడా ఇంతే నియమ నిబద్ధతతో పనిచేయాలని మంచి పేరును పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా. కె.పృథు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి తదితర అధ్యాపకులు అధ్యాపకేదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం

జయభేరి, తుర్కపల్లి, జూలై 13 :

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పిహెచ్సి డాక్టర్ రుచిరా రెడ్డి ఆధ్వర్యంలో ఎంఈఓ మంజుషా రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్బెండజోల్ వాడడం వల్ల కడుపులోని నులిపురుగులు అరికట్టబడి విద్యార్థుల్లో బుద్ధి మాధ్యం శారీరక ఎదుగుదల వంటి రుగ్మతల నుండి కాపాడబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, సిహెచ్ఓ రాజయ్య ఎంపీహెచ్ఏ జానీ పాషా, సునీల్ కుమార్, ఎంపీహెచ్ఏ ఫిమేల్ సువాసిని పంచాయతీ కార్యదర్శి శైలజ, ఆశా వర్కర్లు వరలక్ష్మి, వరమ్మ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జయభేరి, తుర్కపల్లి, జూలై 13 :

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్న ఈదులకంటి పోచమ్మ భర్త రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోట జాన్సన్, రాజు, ఆంజనేయులు, గ్రామపంచాయతీ సిబ్బంది తలారి మాధవి, కోట లావణ్య, బిచ్చల సుశీల, గడ్డమీది లక్ష్మి, పాల్గొన్నారు.

# పిఏసిఎస్ పాలకవర్గాన్ని సన్మానించిన మాజీ సర్పంచ్



జయభేరి, తుర్కపల్లి, జూలై 13 :

తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో నూతన పాలకవర్గాన్ని పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గం సభ్యులు రైతులకు అందుబాటులో ఉండి రైతుల సంక్షేమ ,అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ పిఏసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, డైరెక్టర్లు పాముల రాజు, మోత్కుపల్లి రవి, బానోతు వినోద్, జాగిల్లపురం సతీష్, గుగులోతు హనుమంతు నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్, ఒగ్గు బిక్షపతి ,వంగ నారాయణరెడ్డి, సడల లతా, రామ గౌని మహేష్ కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,సర్పంచులు సోముల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్, సోన్నాయిల రఘు ,ధరావత్ రమేష్, ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, నాయకులు పాంగల బాలకృష్ణ, మోహన్ బాబు నాయక్, బొల్లారం జగదీష్, కోట జహంగీర్, రొయ్యల మధు, బండారి శ్రీను, గురు శ్రీశైలం, కనకరాజు, సీఈవోలు నారా రమేష్, బోరెడ్డి జనార్దన్ రెడ్డి, పాల్గొన్నారు.

# నివాళులర్పించిన సోదా రామకృష్ణ



జయభేరి, పరకాల, జులై 13:

సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చందుపట్ల రాఘవరెడ్డి తండ్రి స్వతంత్ర సమరయోధుడు చందుపట్ల చిన్న మల్లారెడ్డి ఈరోజు ఉదయం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ. రామకృష్ణ తో పాటుగా క్రెడయి గౌరవ అధ్యక్షులు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు పాడి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు మార్క రఘుపతి గౌడ్, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, నాయకులు బొచ్చు జెమిని, పోచనపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ మండల కమిటీ ఎన్నిక



జయభేరి, వర్గల్, జులై 13 :

తురుక కాశ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కరీం ఆదేశాల మేరకు వర్గల్ మండల కమిటీని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా ఎండి మదర్, ఉపాధ్యక్షుడిగా ఎండి లక్కు, ప్రధాన కార్యదర్శిగా షేక్ గోరేమియా, సహాయక కార్యదర్శిగా ఎండి హదీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ఎండి మదర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యుల సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కరీం, సయ్యద్ నగర్ మహమ్మద్ అప్సర్, షరీఫ్ మహబూబ్‌తో పాటు సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

